జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 02 జనవరి 2026 పేజీలు : 14






7 లో..

## బుద్ధవనంలో నూతన సంవత్సర సంబరాలు

# రైతన్నా..కల్తీలతో జర జాగ్రత్తన్నా

- నకిలీ రసాయన ఎరువుల వాడకంతో దిగుబడిపై ప్రభావం
- కొనుగోలు చేసే సమయంలో రశీదు తప్పనిసరి
- మార్కెట్లో కల్తీ విత్తనాలు, ఎరువులు
- నిడమానూరు మండల వ్యవసాయశాఖ అధికారి ముని కృష్ణ సూచనలు



నిడమనూరు,జనవరి01(ప్రజాజ్యోతి) :మార్కెట్లో కల్తీ విత్తనాలు, నకిలీ మందులు, ఎరువులు రాజ్యమేలుతున్నాయి. ఈ నేపథ్యంలో రైతుల అప్రమత్తతే శ్రీరామరక్ష. కూరగాయల సాగు, ఉద్యాన, వాణిజ్య పంటల సాగులో అధిక దిగుబడులు సాధించాలన్న ఉద్దేశంతో రైతులు అధికంగా ఎరువులు వాడుతుంటారని నిడమానూరు మండల వ్యవసాయ శాఖ అధికారి ముని కృష్ణ అన్నారు. కొనుగోలు చేసే ఎరువుల్లో కల్తీ ఉంటే దాని ప్రభావం పంట ఎదుగుదలతో పాటు దిగుబడులపై కూడా ఉంటుందన్నారు. ఎరువుల్లో కల్తీని గుర్తించడం, ఎరువు లను పరీక్షించడంపై ముని కృష్ణ సలహాలు..మిగతా 2లో



## సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

- సీఎం నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి
- కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జక్కిలి ఐలయ్య యాదవ్ మహిళ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి

2 లో..

## కర్షకుల కోసం..పొలాల వద్ద నూతన సంవత్సర వేడుకలు



మిర్యాలగూడ, జనవరి 01,( ప్రజాజ్యోతి ):

దండిగా సొమ్ములు ఉన్నోళ్లు గ్రాండ్ గా వేడుకలు చేసుకుంటారు.. ఓ మోస్తరుగా ఉన్నోళ్లు కాస్త అటహాసంగానే సంబరాలు చేసుకుంటారు.. కానీ రెక్కడితే గానీ డొక్కాడని కూలీలు మాత్రం వేడుకలు చేసుకోవద్దా అని ఆలోచించిన మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకోప్పుల సైదులు పొలాల వద్ద నాట్లు వేస్తున్న కూలీల నడుమ...మిగతా 2లో

## సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ నాయకుడు షరీఫ్

సంస్థాన్ నారాయణపురం, జనవరి 01, (ప్రజాజ్యోతి) : మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్ గురువారం సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదులోని సీఎం ఛాంబర్ లో గురువారం రేవంత్ రెడ్డిని కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.



## అయ్యప్ప సన్నిధిలో నయా సాల్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ, జనవరి 01,( ప్రజాజ్యోతి ):

పట్టణంలోని పులిమేడు ఆశ్రమంలోని అయ్యప్ప స్వామి సన్నిధిలో గురువారం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. మాజీ కౌన్సిలర్, గురు ..మిగతా 2లో

# బుద్ధవనంలో నూతన సంవత్సర సంబరాలు

**మహాస్థూపం చెంత కేక్ కట్ చేసిన అధికారులు-**

**ఉత్సాహంగా పాల్గొన్న అధికారులు, సిబ్బంది**

నాగార్జునసాగర్ జనవరి1 ప్రజా జ్యోతిప్రపంచ ప్రసిద్ధ బౌద్ధ ఆధ్యాత్మిక కేంద్రం నాగార్జునసాగర్ బుద్ధవనంలో నూతన సంవత్సర



వేడుకలు అట్టహాసంగా జరిగాయి 2026 నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా గురువారం బుద్ధవనం ప్రాంగణంలోని అద్భుతమైన మహాస్థూపం వద్ద అధికారులు,సిబ్బంది కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు,ఈ సందర్భంగా బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన మాట్లాడుతూ రాబోయే కాలంలో బుద్ధవనం ప్రపంచ పర్యాటక పటంలో మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు పర్యాటకులకు మెరుగైన సేవలు అందించడంలో సిబ్బంది పాత్ర కీలకమని ఈ ఏడాది అందరూ రెట్టింపు ఉత్సాహంతో ఆరోగ్యంగా ఉంటూ విధుల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు,ఈ సంబరాల్లో పర్యాటక శాఖ డీఈ శ్రీనివాస్ రెడ్డి,బుద్ధవనం ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర,టూరిజం గైడ్ సత్యనారాయణ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.నూతన ఉత్సాహంతో బుద్ధవనం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**సీఎం నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి**

**కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్ మహిళ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి**

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 01, (ప్రజాజ్యోతి) :**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్, మహిళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణిలు అన్నారు. రాష్ట్ర సచివాలయంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఛాంబర్ లో గురువారం ఉదయం జక్కలి ఐలయ్య యాదవ్, బండ్రు శోభారాణి లు కలిసి బొకే అందజేసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం జక్కలి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక శాతం స్థానాలను దక్కించుకున్నదని తెలిపారు. రానున్న ఎంపీటీసీ జడ్పిటిసి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో 90 స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందన్నారు. నూతన సంవత్సరంలో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అందించి ప్రజల మన్ననలను పొందుతారని తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో రానున్న ఎన్నికల్లోను అధిక శాతం స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నెట్టు శ్రీకాంత్, కరంటూత్ గోపి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు చెక్కలి ఐలయ్య యాదవ్ రాష్ట్ర మంత్రి సీతక్క, సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# కర్షకుల కోసం..పొలాల వద్ద నూతన సంవత్సర వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. కాల్వపల్లి గ్రామ శివారులోని పొలాల వద్దకు వెళ్లి కల్వపల్లి తండా గ్రామ సర్పంచ్ ధీరావత్ అంజలి లింగా నాయక్ తో కలిసి కేక్ కట్ చేసి, కూలీలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయకుల ఆధ్వర్యంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. పేదవాడి సొంతింటి కల ఇందిరమ్మ గృహాల నిర్మాణంతో గ్రామాలలో నూతన కళ వచ్చిందన్నారు. నాటి వైయస్సార్ నుండి నేటి రేవంత్ రెడ్డి వరకు రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని నూతన సంవత్సరంలో ప్రజలు మరింత అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాల్వపల్లి మాజీ సర్పంచ్ జంగిలి




లింగయ్య యాదవ్, తండా ఉపసర్పంచ్ సిరిశాల సాలయ్య, పానుగోతు మల్సూర్, ఇస్లావత్ కృష్ణ, మోతీ,అశోక్, సిరిశాల అంజమ్మ, రాములమ్మ, వెంకటమ్మ, రాజమ్మ, సోమయ్య,గణేష్ తదితరులు ఉన్నారు.

# అయ్యప్ప సన్నిధిలో నయా సాల్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

(మొదటి పేజీ తరువాయి)

స్వామి దేశిడి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి కాలనీలోని గడపగడపకు తిరుపతి శ్రీవారి లడ్డు ప్రసాదం, క్యాలెండర్లను పంపిణీ చేసేందుకు సన్నద్ధమయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ఆధ్యాత్మికపరమైన ఓ మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు గురుస్వామి దేశిడి శేఖర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. కార్తీక మాసంలో నిర్వహించిన మహా అన్నదాన ప్రసాద కార్యక్రమంలో కూడా ఎంతగానో సేవలు చేసిన దేశిడిశేఖర్



రెడ్డి, గోదాల జానకిరామ్ రెడ్డి లతోపాటు ప్రతి ఒక్కరిని పేరుపేరునా అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, గురుస్వామి నాగరాజు, అయ్యప్ప స్వాములు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# రైతన్నా..కల్తీలతో జర జాగ్రత్తన్నా

**నకిలీ రసాయన ఎరువుల వాడకంతో దిగుబడిపై ప్రభావం**

**కొనుగోలు చేసే సమయంలో రశీదు తప్పనిసరి**

**మార్కెట్లో కల్తీ విత్తనాలు, ఎరువులు**

**నిడమనూరు మండల వ్యవసాయశాఖ అధికారి ముని కృష్ణ సూచనలున్నాయి**

(మొదటి పేజీ తరువాయి)

సూచనలు ఇలా...పట్టణాలు గ్రామీణ ప్రాంతాల్లోని మార్కెట్లోకి కల్తీ, నాసిరకం, నకిలీ ఎరువులు పుట్టగొడుగుల్లా పుట్టు కొస్తున్నాయి. పోషకాలు తక్కువగా ఉన్న వాటిని రైతులకు అంటగడుతున్నారు. అమ్మోనియం క్లోరైడ్ అమ్మోనియం సల్ఫేట్లలో ఉప్పు కలుపుతారు. సూపర్ ఫాస్పేట్లో సుద్దపొడి, జిప్సం, యూరియాలో సాధారణ ఉప్పు కలిపే అవకాశం ఉంది. ఎంఓపీలో ఇసుక, ఉప్పు కలిపే అవకాశం ఎక్కువగాఉంటుంది. గుళిక రూపంలోని సూపర్ పాస్ఫేట్ను డీఏపీ లేదా ఎస్పీజే కాంప్లెక్స్ ఎరువులుగా నమ్మించి అమ్ముతుంటారు. సాధారణ ఉప్పును ఎంఓపీగా, లేక సల్ఫేట్గా, మెగ్నీషియం సల్ఫేట్ ను జిక్ సల్ఫేట్ గా విక్రయిస్తుంటారు.-నాణ్యత పరీక్షలు ఇలా..ఒక పరీక్ష నాళికలో ఒక గ్రాం యూరియాను 5 మిల్లీలీటర్ల నీటిలో వేసి బాగా కలియబెట్టాలి. చుక్కల సిల్వర్ నైట్రేట్ ద్రావణం దీనిలో కలపాలి. తెల్లటి అవక్షేపంగా మారితే అది కల్తీ ఎరువుగా గుర్తించాలి. పాడిలా తయారు చేసుకున్న గ్రాము డీఏపీని పరీక్ష నాళికలో వేసి 5 మిల్లీలీటర్ల స్వచ్ఛమైన నీటిలో కలపాలి. దీనికి మిల్లీలీటర్ నైట్రిక్ యాసిడ్ వేసి కదిపితే అర్థ పార్శక ద్రావణం ఏర్పడితే అది నాణ్యమైనదిగా, అలా కాకుండా కరగనిఅడుగు భాగంలో చేరితే కల్తీదిగా భావించాలి.- పరీక్ష నాళికలో ఒక గ్రాము మ్యూరేట్ ఆఫ్ పొటాష్ (ఎంఓపీ) ఎరువులో 5 మిల్లీ లీటర్ల నీటిని వేసి బాగా కరిగేటట్లు చేయాలి. కొద్దిపాటి ఎరువు పదార్థం నీటిపై తేలితే స్వచ్ఛమైన ఎరువుగా, ఎక్కువ మొత్తంలో కరగకుండా అడుగుభాగం చేరితే అది కల్తీ ఎరు వుగా గుర్తించాలి.-కాంప్లెక్స్ ఎరువుల విషయంలో గ్రాము ఎరువును 5 మిల్లీలీటర్ల నీటిలో కలిపి బాగా కదపాలి. దీనికి మిల్లీలీటర్ సోడియం హైడ్రాక్సైడ్ ద్రావణం కలిపి ఒక వైపు నుంచి పరీక్ష నాళికను వేడిచేయాలి. తడిగా ఉన్న ఎర్ర లిట్మస్ పేపర్ను పరీక్ష నాళిక ద్వారం దగ్గర ఉంచితే లిట్మస్ కాగితం నీలి రంగులోకి మారితే నత్రజని ఉందని గుర్తించాలి. అదే పరీక్షకు 2 మిల్లీలీటర్ల ఫెర్రిక్ క్లోరైడ్ అమ్మో నియం ఎసిఫేట్ కల పాలి. పసుపు రంగు అవక్షేపం వస్తుంది. దీనికి 5-6 చుక్కల నైట్రిక్ యాసిడ్ కలి పితే అవక్షేపం కరిగిపో తుంది. అలా జరిగితే ఫాస్ఫేట్ ఉన్నట్లు గుర్తించాలి.గ్రాము ఎరువును తీసుకుని 5 మిల్లీ లీటర్ల నీటిలో ఎరువును కరిగించాలి. ఫిల్టర్ పేపర్ సాయంతో



వడపోయాలి. దీనికి 2 మిల్లీలీటర్ల ఫార్మ డీహైడ్ ద్రావణం కలపాలి. 5 నిమిషాల తర్వాత. ద్రావణం ఎరువులా మారుతుంది. దీనికి సోడియం హైడ్రాక్సైడ్ ద్రావణం ఒక్కొక్క చుక్క పసుపు రంగు వచ్చేదాకా కలపాలి. దీనికి మిల్లీ లీటర్ కోబాల్ట్ నైట్రేట్ ద్రావణం కలిపితే పసుపు పచ్చ అవక్షేపం ఏర్పడుతుంది. ఇలా జరిగితే ఎరువులో పొటాష్ ఉన్నట్లు గుర్తించాలి.. ఎరువుల కొనుగోలు విషయంలో దుకాణం గుడ్విల్ కూడా దృష్టిలో ఉంచుకోవాలి. కొనుగోలు సమయంలో రశీదులు తీసుకోవడం మర్చిపో కూడదు. ఎరువుల పరీక్షలు చేయడం రైతులకు ఇబ్బం ది అనిపించినా, అనుమానం వచ్చినా వ్యవ సాయ అధికారులకు సమాచారం అందించాలి...

# ఘనంగా జువ్వి గూడెం గ్రామ సర్పంచ్ గా చింత అనిల్ కుమార్ ప్రమాణ స్వీకారం



**నార్కట్ పల్లి, జనవరి 1( ప్రజా జ్యోతి ):**

నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండల పరిధిలోని జువ్విగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా చింత అనిల్ మరియు పాలకవర్గ ప్రమాణస్వీకారం మహోత్సవానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొని పాలకవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించి, కొత్త సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఊశయ్య గౌడ్, సట్టు సత్తయ్య, చిన్న తుమ్మల గూడెం సర్పంచ్ మహేష్, చెరువుగట్టు సర్పంచ్ నేతకాని కృష్ణయ్య పాల్గొన్నారు.

# అయ్యప్ప సన్నిధానం కోసం బోరు వేయించిన దొంతి నర్సింహ ముదిరాజ్




**ఆలేరు జనవరి 1 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని చాడ గ్రామంలో అయ్యప్ప స్వాముల సన్నిధానం వద్ద వారికి నీటి సౌకర్యం కోసం చాడ గ్రామానికి చెందిన కి, శే? దొంతి ముత్యాలు కుమారుడు దొంతి నరసింహ సొంత నిధులతో బోరు వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు నీటి సౌకర్యం కోసం ఇబ్బంది లేకుండా ఉండాలని మా నాన్న జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో చాడ సర్పంచ్ ఆకుల శ్రీను, చాడ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దొంతి శ్రీనివాస్, ముత్తి రెడ్డి గూడెం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జోరుక ఎల్లేష్ ముదిరాజ్,వార్డు సభ్యులు ఈర్ల మైసయ్య,గుర్రాల పరమేష్, గుండెబోయిన ఐలయ్య,గుర్రాల గోపాల్,గుర్రాల మహేష్, అన్నెబోయిన నాగయ్య,అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు అడ్వకేట్ గా ప్రమాణ స్వీకారం చేసిన కరుణాకర్

**ఆలేరు జనవరి 1 (ప్రజా జ్యోతి )**



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం నాంచారి పేట గ్రామానికి చెందిన గంధముల కర్ణాకర్ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ గా గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చుల గ్రామం నుంచి ప్రస్తావనాన్ని ప్రారంభించి క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదివి న్యాయ శాఖలో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో అడ్వకేట్ గా చేరాన్నానారు. న్యాయవిద్యను హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో పూర్తి చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలోని పలువురు ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు గ్రామస్తులు వారిని అభినందించారు

# మెడ్ ప్లస్ ఫార్మసీ నూతన స్టోర్ ప్రారంభం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 01(ప్రజాజ్యోతి):**



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గల నియో హాస్పిటల్ పక్కన భారతదేశంలోని అతిపెద్ద ఫార్మసీ రిటైల్ నెట్‌వర్క్‌లలో ఒకటైన మెడ్ ప్లస్ ఫార్మసీ వారు నూతనంగా ఏర్పాటు చేసిన స్టోర్ ను ఆ కంపెనీ జనరల్ మేనేజర్ ఆపరేషన్స్ ఉమాపతి రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడ్ ప్లస్ ఫార్మసీ వారి నూతన స్టోర్ ప్రారంభోత్సవం సందర్భంగా పలు రకాల ఆఫర్లను అందిస్తున్నట్లు తెలిపారు. పరిమిత కాల వ్యవధి ఆఫర్ గా రూ.2499 కంటే ఎక్కువ ఆర్డర్లపై 25శాతం రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. మెడ్ ప్లస్ ఫార్మసీ ప్లాన్ మెంబర్షిప్ తీసుకున్న వారికి మెడ్ ప్లస్ బ్రాండ్ మందులపై 50 నుంచి 80శాతం,బ్రాండెడ్ మెడిసిన్ పై 20శాతం డిస్కౌంట్ అందిస్తున్నట్లు చెప్పారు. తమ స్టోర్ నందు అన్ని రకాల ఫార్మసీ,సర్జికల్,బేబీ కేర్,పర్సనల్ కేర్, సానిటరీ,హైజీన్ ఉత్పత్తులు,ఫస్ట్ ఎయిడ్ కిట్లు,ఆరోగ్య సంరక్షణ పరికరాలు లభిస్తాయని తెలిపారు. సూర్యాపేట పట్టణ,పరిసర ప్రాంత ప్రజలు తాము అందించే వివిధ రకాల ఆఫర్లను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రసన్నకుమార్,స్టోర్ మేనేజర్ అజయ్ కుమార్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మా వాడలో మా రాజ్యం ద్వారానే సబండ కులాలకు రాజ్యాధికారం వస్తుంది



**తుంగతుర్తి, జనవరి 01,(ప్రజా జ్యోతి):**

మా వాడలో మా రాజ్యం ద్వారానే సబ్బండ కులాల కు రాజ్యాధికారం వస్తుందని సి పి యు ఎస్ ఐ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న అన్నారు. గురువారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో మారోజు వీరన్న 64వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడుతూ... కుల వర్గ పోరాటాల సిద్ధాంతకర్త ,సి పి యు ఎస్ ఐ పార్టీ వ్యవస్థాపక కార్యదర్శి కామ్రేడ్ మారోజు వీరన్న అని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కావాలని మొట్టమొదటిగా నినాదించినటువంటి మారోజు వీరన్న పేరును సూర్యాపేట జిల్లాకు ప్రకటించాలని ,ప్రభుత్వాన్ని సి పి యు ఎస్ ఐ పార్టీ డిమాండ్ చేసింది .ములుగు జిల్లాకు సమ్మక్క సారక్క ప్రకటించాలని, అలాగే మహబూబాద్ జిల్లాను తెలంగాణ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ టాను నాయక్ జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపియుఎస్ఐ నాయకులు మట్టపల్లి లింగయ్య, మట్టపల్లి యాదయ్య ,వెంకట్ రాములు ,ఉపేందర్ , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నందికొండలో ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

**మహిళా ఓటర్లదే పైచేయి**

**మొత్తం ఓటర్లు 13,503**

**మహిళలు 7,066,పురుషులు 6,437**

**ఓటర్ జాబితాలో తప్పులుంటే సవరణకు జనవరి 10 వరకు అవకాశం**

**మున్సిపల్ కమిషనర్ వేణు పిలుపు**

**నాగార్జునసాగర్ జనవరి 1 ప్రజా జ్యోతి**

నందికొండ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది,మున్సిపాలి టీకి సంబంధించి 12 వార్డుల ముసాయిదా ఓటర్ల జాబితాను మున్సిపల్ కమిషనర్ గురువారం అధికారికంగా విడుదల చేశారు,ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చింతా వేణు తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్,జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం,నల్గొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నందికొండ మున్సిపాలిటీ పరిధిలో జరిగే పట్టణ స్థానిక సంస్థల సాధారణ ఎన్నికలు 2026 నేపథ్యంలో మున్సిపాలిటీ కి సంబంధించిన డ్రాఫ్ట్ వార్డుల వారిగా ఓటర్ల జాబితాలు సిద్ధం చేశామన్నారు ఈ నేపథ్యంలో మున్సిపాలిటీలో మొత్తం ఓటర్ల సంఖ్య 13,503 కాగా,అందులో సగానికి పైగా మహిళలే ఉన్నారు,ఇందులో పురుష ఓటర్లు 6,437,ఉండగా మహిళా ఓటర్లు 7,066,ఉన్నారు ఇతరులు 01 ఉన్నారు,ఈ వాటర్ జాబితాలో ఒకవేళ మీ పేరు లేకపోతే కొత్తగా జనవరి 10 లోగా చేర్చుకోవచ్చు, అలాగే వేరే వార్డులో పేరు పడినా,తప్పుగా నమోదైనా లేదా అర్హత లేని వారి పేర్లు ఉన్నా మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలన్నారు,ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం జనవరి 1 ఓటర్ల ముసాయిదా జాబితా ప్రదర్శన జనవరి 5 మున్సిపల్ స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం,జనవరి 6 జిల్లా స్థాయిలో సమీక్షా సమావేశం,జనవరి 10 అన్ని అభ్యంతరాల పరిష్కారం తర్వాత తుది ఓటర్ల జాబితా విడుదల,చేస్తున్నామన్నారు, ప్రతి ఓటరు తమ బాధ్యతగా ఓటర్ల జాబితాను పరిశీలించుకోని జనవరి 10న తుది జాబితా వచ్చిన తర్వాత మార్పులకు అవకాశం ఉండదు,కాబట్టి ఈ 10 రోజుల సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్,ఆదేశాలు జారీ చేశారు,ఈ ఓటర్ల జాబితా విడుదల కార్యక్రమంలో మున్సిపల్ వార్డ్ ఆఫీసర్,సాయి భరద్వాజ్,రమేష్ కార్యాలయ సిబ్బంది,మహేష్ బాలాజీ సురేష్ పాల్గొన్నారు.



# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

## ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**కోదాడ టౌన్, జనవరి 01 (ప్రజా జ్యోతి):**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కోదాడ పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు ఉప్పుగండ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాయకులు ఖమ్మం క్రాస్ రోడ్ లో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు మాట్లాడుతూ కొత్త ఏడాదిలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు అందరూ ఐక్యమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లు నర్సయ్య, గుళ్లపల్లి సురేష్, సాతులూరు గురవయ్య, కొల్లు సత్యనారాయణ, పిట్టల శోభన్ బాబు, సైదయ్య గౌడ్,ఎటుకూరి సురేష్, గంధం రామకృష్ణ, కోదాడ రేవంత్ రెడ్డి, షేక్ హబీబ్ తదితరులు పాల్గొన్నారు.





## రాష్ట్రపతి భవన్ లో సంక్రాంతి సంబరాలు



ఆలేరు జనవరి 1 (ప్రజా జ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామానికి చెందిన బండి రమేష్ ఒగ్గుడోలు 15 మంది యువ ఒగ్గు కళాకారులతో జనవరి 8 వ తేదీన రాష్ట్రపతి భవన్ లో సంక్రాంతి సంబరాలు చేయడం జరుగుతుందని కళాబృందం కళాకారుడు రమేష్ ఒక ప్రకటన తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఇటువంటి అవకాశం ఇచ్చినటువంటి తెలంగాణ రాష్ట్ర భాష సంస్కృతిక శాఖ తెలంగాణ రాష్ట్రానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు

## సీనియర్ ఆర్ ఎం పి మృతికి సంతాపం.

**నాగారం జనవరి 1 ప్రజా జ్యోతి.**

నాగారం మండల పరిధిలోని పసునూరు గ్రామానికి చెందిన సీనియర్ ఆర్ ఎం పి, గ్రామ మాజీ సర్పంచ్ ప్రతాపురం రంగాచార్యులు (80) గురువారం మృతి చెందగా విషయం తెలుసుకున్న నాగారం మండల ఆర్ ఎం పి మరియు పి ఎం పి ల సంఘం మండల అధ్యక్షులు తీగుళ్ల ప్రశాంత్ ఆయన కుటుంబాన్ని సందర్శించి భౌతిక కాయానికి పూలమాలవేసి సంతాపం తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులను



పరామర్శించారు. ఆయన వెంట ఆర్ ఎం పి మరియు పి ఎం పి ల సంఘం ప్రధాన కార్యదర్శి తంగెళ్ల వెంకన్న ఉపాధ్యక్షులు గోపగని వెంకన్న ఆర్గనైజర్ గుడేపూరి వెంకాటేశ్వర్లు సోషల్ మీడియా కో ఆర్డినేటర్ డి లక్ష్మణ్ పానుగంటి సతీష్ తదితరులు ఉన్నారు.

## ఫోటోగ్రాఫర్ల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

కోదాడ టౌన్, జనవరి 01 (ప్రజా జ్యోతి):కోదాడ పట్టణంలోని




ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను గురువారం ఉత్సాహంగా నిర్వహించారు. హుజుర్నగర్ రోడ్ లో సభ్యులందరూ కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ వృత్తిపరమైన ఒత్తిడిని పక్కన పెట్టి, సభ్యులందరి మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించేందుకు ఈ వేడుకలు దోహదపడతాయని పేర్కొన్నారు. కొత్త ఏడాదిలో అసోసియేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వర్మ, స్వామి, సురేష్, శ్రీను, లక్ష్మణ్, వనం ప్రభాకర్, వీరన్న, అల్లిక శ్రీను, విష్ణు, హరీష్, ల్యాబ్ వాసు, సైదాచారి, ఆల్బమ్ సైదా, స్వాతి నాని,శ్రావణ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల

భూదాన్ పోచంపల్లి, జనవరి 1 (ప్రజాజ్యోతి):

తెలంగాణ రాష్ట్ర మునిసిపల్ 2వ సాధారణ ఎన్నికలు 2026లో భాగంగా భూదాన్ పోచంపల్లి పురపాలక సంఘ పరిధిలోని 13 వార్డులకు సంబంధించిన డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను గురువారం మునిసిపల్ అధికారులు విడుదల చేశారు. ఈ జాబితాలో వార్డుల వారిగా 1వార్డు 1162, 2వార్డు 1208, 3వార్డు 1213, 4వార్డు 1214, 5వార్డు 1197, 6వార్డు 1247, 7వార్డు 1407, 8వార్డు 1209, 9వార్డు 1130, 10వార్డు 1244, 11వార్డు 1079, 12వార్డు 1399, 13వార్డు 1130 మొత్తం 15,839 మంది ఓటర్లు ఉన్నట్లు మునిసిపల్ కమిషనర్ కె. అంజన్‌రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను ప్రజల పరిశీలనార్థం పోచంపల్లి మునిసిపల్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాలలోని నోటీసు బోర్డులపై ప్రదర్శించినట్లు పేర్కొన్నారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో పేరు నమోదు, తొలగింపు లేదా సవరణలకు సంబంధించి ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని లిఖితపూర్వకంగా పోచంపల్లి మునిసిపల్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. నిర్ణీత గడువులోగా అభ్యంతరాలు తెలియజేయాలని, తద్వారా తుది ఓటర్ జాబితాను పారదర్శకంగా సిద్ధం చేయడానికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.



## బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత

**నాంపల్లి,జనవరి,01(ప్రజాజ్యోతి)**

:మండలంలోని దామెర గ్రామానికి చెందిన బద్దుల బుగ్గయ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ దామెర శోభసహదేవ్, ఉప సర్పంచ్ కాటబోయిన శంకరయ్య లు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు.అనంతరం బాధిత కుటుంబానికి 25కిలోల బియ్యం, నిత్యవసర సరకులను అందజేశారు.ఈ కార్యక్రమంలో వీరి వెంట పూదరి యాదయ్య, సురకారపు యాలద్రి, బచ్చనబోయిన శంకర్ ,నక్క శ్రీనివాసులు, మండల నరసింహ,తల్లోజ్ ప్రవీణ్ కుమార్, మాడుగుల సైదులు, జోగు యాదయ్య, మండల అనీల్, బచ్చనబోయిన నాగేష్, బలుసుల శ్రీను, మంగి రవి లు ఉన్నారు.



## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సుధాకర్ పీవీసీ ఎండీ మీలా మహదేవ్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 01(ప్రజాజ్యోతి):నూతన ఆంగ్ల సంవత్సరంను పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొప్పుల వేణారెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ ను సుధాకర్ పీవీసీ మేనేజింగ్ డైరక్టర్ మీలా మహదేవ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా క్యాలండర్,డైరీలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సుధాబ్యాంకు వైస్ ఛైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్,పివిఎస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్య సాధనే విద్యార్థి విజయానికి మార్గం- విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు

**భూదాన్ పోచంపల్లి, జనవరి 1 (ప్రజాజ్యోతి)**

:ప్రతి విద్యార్థికి లక్ష్య సాధనే విద్యార్థి విజయానికి మార్గం అని విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు



అన్నారు. భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామంలోనివిజ్ఞాన్స్ యూనివర్సిటీలో గురువారం నూతన సంవత్సరవేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కేక్కట్ చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరంమాట్లాడుతూ, విద్య ఉద్దేశ్యం కేవలం పట్టాలు పొందడమే కాదని,సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా విద్యార్థులను తీర్చిదిద్దడమేముఖ్యమని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగాసాంకేతిక నైపుణ్యాలు విద్యార్థులు పెంపొందించుకోవాలనిసూచించారు.

# హాలియా మున్సిపాలిటీ ఓటర్ల జాబితా రెడీ

**హాలియా,జనవరి1(ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ జారీ చేయడంతో హాలియా మున్సిపాలిటీ ఓటర్ల జాబితాను అధికారులు విడుదల చేశారు. జనవరి చివరి వారంలో ఫిబ్రవరి నెలలో జరిగే మున్సిపాలిటీ ఎన్నికలు జరగనున్న న్న నేపథ్యంలో ఓటర్ల జాబితాను గురువారం విడుదల చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఎం రామదుర్గారెడ్డి తెలిపారు. గడచిన శాసనసభ నియోజకవర్గ ఓటర్ల జాబితా ఆధారంగా డ్రాఫ్ట్ విడుదల చేశారు. హాలియా మున్సిపాలిటీలో మొత్తం ఓటర్లు 12,807 మంది ఉండగా... ఇందులో పురుష ఓటర్లు 6270 మంది, మహిళ ఓటర్లు 6529 ఓటర్లు ఇతరులు ఇద్దరు ఉన్నట్లు అధికారులు డ్రాఫ్ట్ లో ధ్రువీకరించారు. 12 వార్డులకు ఓటర్ లిస్ట్ సిద్ధం చేసినట్లు మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు. ఓటర్ జాబితా పై అభ్యంతరాల నేపథ్యంలో ఈనెల 5వ తేదీన అఖిలపక్ష పార్టీల సమావేశం నిర్వహించనున్నారు. జనవరి 6న జిల్లా స్థాయి సమావేశం నిర్వహించి 10 వ తేదీన తుది జాబితాను విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆయా వార్డుల వారిగా ఓటర్లు తమ ఓటర్ జాబితా ను పరిశీలించి అభ్యంతరాలు ఉన్నచో వెంటనే సంబంధిత కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని కోరారు.




# నూతన జెండా ఆవిష్కరించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్యా మంజు నాయక్

మఠంపల్లి జనవరి 1 (ప్రజా జ్యోతి) మఠంపల్లి మండలం చెన్నై పాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నూతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పార్టీ అధ్యక్షుడు భూక్యా మంజు నాయక్ హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి సహాయ సహకారాలతో ఊరిని మరింత అభివృద్ధి పథంలో నడిపించి ప్రతి పేద వాడిని సంక్షేమ పథకాలు లబ్ధి చేకూరేలా కాంగ్రెస్ పార్టీ



ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షుడు నవీన్ నాయక్,సర్పంచ్ చెన్నాయి పాలెం భూక్యా రవీందర్ నాయక్,సర్పంచ్లు జ్యోతి శ్రీనివాస్ నాయక్, భద్రమ్మ బాబు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భీముడు నాయక్, సేవాలాల్ సేన అధ్యక్షుడు



బానతో తులసిరాం నాయక్,మాజీ సర్పంచ్ నాగు నాయక్,ఉప సర్పంచ్ నాగు నాయక్,గ్రామ శాఖ అధ్యక్షుడు మాలోతు పున్నా నాయక్,మాజీ వార్డు సభ్యులు భూక్యా హతిరం, బానోతు నరసింహ,వార్డు సభ్యులు గోవర్ధన్ నాయక్, నాగార్జున,శంకర్, చిన్నా, యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్యా అభిరామ్,సతీష్, చింటు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీను,రమణ,స్వామి ,వెంకటేశ్వర్లు,లక్య నాయక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి - సిఐటియు జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ

**హాలియా,జనవరి1(ప్రజా జ్యోతి)**

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ఉద్యోగ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. గురువారం హాలియా పట్టణంలోని సుందరయ్య భవన్ లో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక చట్టాలను తెచ్చి దేశ ప్రజలకు తీవ అన్యాయం చేస్తుందని విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోట్స్ తెచ్చి కార్మిక వర్గాన్ని దోపిడి చేయడానికి అవకాశం ఇచ్చిందని ఆరోపించారు. అనేక పోరాటాల ఫలితంగా వామపక్షాల మద్దతుతో 2005 లో



ప్రారంభమైన ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి పేదల పొట్టలు కొట్టే విధంగా విబిజి రాంజీ చట్టం తేవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. రైతాంగానికి అండగా ఉంటామన్న మోడీ సర్కార్ కనీస మద్దతు ధరల చట్టం చేయకపోగా విద్యుత్ సవరణ బిల్లు పేరుతో విద్యుత్ రంగాన్ని ప్రవేట్ పరం చేసి ప్రజలపై భారం పడేవిధంగా కొత్త చట్టం తెచ్చిందని విమర్శించారు. జనవరి 19 న కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన చట్టానికి వ్యతిరేకంగా నిర్వహించే సభకు కార్మికులు రైతాంగం ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంత విజయాలను పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాస్ రెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కే. బషీర్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జటావత్ రవి నాయక్,దుబ్బ రామచంద్రయ్య,రేబెల్లి వెంకటేశ్వర్లు,పొదిల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రంగని గుడిలో కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలునూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

కోదాడ టౌన్, జనవరి 01 (ప్రజా జ్యోతి):పట్టణంలోని శ్రీ గుంటి రఘునాథ స్వామి రంగని గుడిలో ధనుర్మాస ఉత్సవాలు 17 వ రోజు గురువారం వైభవముగా నిర్వహించారు. ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండరు ను ఆవిష్కరించారు. దేవాలయ అర్చకులు నల్లాన్ చక్రవర్తుల రాఘవ చార్యులు కార్యనిర్వాహనాధికారి తుమ్మల వెంకటచలపతి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వే?నెపల్లి శ్రీనివాసరావు గుడుగుంట్ల భాస్కర్ గుడుగుంట్ల హరిబాబు,ఆధారపు మధుసూదన్ రావు, ఓరుగంటి రంగారావు, సిరంగి నరసింహారావు, సిరంగి వెంకటేశ్వరరావు, తాడూరి చెన్న క్రిష్ణయ్య, ఓరుగంటి ప్రభాకర్ రావు,గెల్లా రాజేంద్రప్రసాద్, మామిడి శ్రీనివాసరావు, దేవినేని సుష్మ, శ్రీదేవి, భాగ్యలక్ష్మి, కొండపల్లి లక్ష్మి, మాధురి, మాశెట్టి సరిత,ఓరుగంటి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# ఎఐసీసీ సభ్యులు సర్వోత్తం రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు.

**నాగారం జనవరి 01ప్రజా జ్యోతి**

.నూతన సంవత్సరం సందర్భంగా ఎఐసీసీ సభ్యులు సర్వోత్తం రెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు. ఈ సందర్భంగా వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్టంగూరి వెంకట్ రెడ్డి,నాగారం మండల యువ నాయకులు కట్ల రమేష్,నాగారం మండల యువజన కాంగ్రెస్ నాయకులు పోగుల విక్రమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సాయి మందిరంలో పూజలు అన్నదానం సర్పంచులకు ఘన సన్మానం

**కోదాడ టౌన్,జనవరి 01(ప్రజా జ్యోతి)**

:కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామం సాయి మందిరంలో గురువారం సర్పంచులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించిన



ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక వాతావరణం మధ్య ఘనంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముందు సాయి మందిరంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. చిమిర్యాల గ్రామ సర్పంచ్ కొత్త గురవయ్య, దొరకుంట గ్రామ సర్పంచ్ పాలకి సురేష్, నల్లబండగూడెం గ్రామ సర్పంచ్ అల్సగాని భవాని శరబయ్య, రెడ్లకుంట గ్రామ సర్పంచ్ పోలంపల్లి కుటుంబరావు, ఉప సర్పంచ్ మల్లెల ప్రసాద్, మంగళ్ తండా గ్రామ సర్పంచ్ ధరావత్ బాబ్జీ నాయక్‌లతో పాటు రిటైర్డ్ డీపీఓ వెంకటేశ్వర్లు ను దేవాలయ కమిటీ సభ్యులు, నాయకులతో శాలువాలతో సత్కరించారు. అనంతరం



దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నూతన సంవత్సరం సందర్భంగా సాయి మందిరానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు అన్నప్రసాదం అందించడం ద్వారా సేవా కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యం కల్పించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు మాట్లాడుతూ, సాయి మందిరంలో ప్రతి గురువారం



అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామాల అభివృద్ధి తో పాటు ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలు, గ్రామస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగవరపు లక్ష్మణరావు, రవి, ధరావత్ నాగేశ్వరరావు, శేషు, ఆలయ అర్చకులు సాయి శర్మతో పాటు దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు..

నూతనకల్.. జనవరి 01 ప్రజా జ్యోతి

:మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని ప్రజలు,ప్రజాప్రతినిధులు, సర్పంచులు,వార్డు సభ్యులు గురువారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకులను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రత్యేకించి మండల పరిధిలోని తాళ్ళ సింగారం సర్పంచ్ జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్ తమ పార్టీ రంగులో కేకును తయారు చేయించి కట్ చేసి తమ గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని అందరూ అభివృద్ధి పదంలో ముందుకు వెళ్లేలా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలను అష్టైశ్వర్యాలను ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈ వేడుకలలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, సర్పంచులు,వార్డు సభ్యులు, యువజన సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వార్డుల వారీ ముసాయిదా ఓటరు జాబితా విడుదల

మిర్యాలగూడ, జనవరి 01,( ప్రజాజ్యోతి ): మున్సిపల్ ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధమవుతున్న వేళ గురువారం ముసాయిదా ఓటరు జాబితాను పురపాలక సంఘ కార్యాలయం లో కమిషనర్ జి. శ్రీనివాస్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయం , సబ్ కలెక్టర్ , తహసీల్దార్ కార్యాలయం,జిల్లా కలెక్టరేట్ లో జాబితా అందుబాటులో ఉంటుందన్నారు. ఓటరు వివరాల్లో మార్పులు, చేర్పులు,అభ్యంతరాలకు పురపాలక సంఘ కార్యాలయం లో ఫిర్యాదుల కేంద్రంలో స్వీకరించబడుతాయని తెలిపారు. ఓటర్లు, రాజకీయ పార్టీలు ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# స్మార్ట్ స్కూల్లో ఘనంగా కల్చరల్ ఫెస్టివల్







**కోదాడ టౌన్,జనవరి 01(ప్రజా జ్యోతి)**

:సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని రామ్మూర్తి నగర్ లో గల స్మార్ట్ పాఠశాలలో భారతదేశ కల్చరల్ ఫెస్టివల్ ప్రధానోపాధ్యాయుడు ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్ణయించారు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకు సంబంధించిన సాంస్కృతి సాంప్రదాయాలు, ఆ ప్రాంత వేషధారణ, ముఖ్యమైన ప్రదేశాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. చిన్నారులకు కేటాయించిన రాష్ట్రాల వేషధారణతో ఆయా రాష్ట్రాల సంస్కృతిని వివరిస్తూ పోటీలో పాల్గొన్నారు. ఈ కల్చరల్ ఫెస్టివల్ ద్వారా జాతీయ ఐక్యత, సంస్కృతి పట్ల గౌరవం, ఆత్మవిశ్వాసం పెంపొందినట్లు విద్యార్థులు తెలిపారు. ఉపాధ్యాయురాళ్ళు లహరి, మస్త్ర, సైనా, శిరీష, అరుణ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ స్వర్గపురి రథం విరుద్ధ దిశలో

**భూదాన్ పోచంపల్లి, జనవరి 1 (ప్రజాజ్యోతి):**

మున్సిపల్ పరిధిలో మృతి చెందిన వ్యక్తుల అంత్యక్రియలకు అవసరమైన స్వర్గపురి వాహనం మృతులకు అవసరమైన సమయంలో స్వర్గపురి రథం విరుద్ధ దిశలో పంపబడడంతో స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. వివరాలలోకి వెళితే మున్సిపాలిటీ పరిధిలో గురువారం ఉదయం గోరుకంటి రేణుక మరణించడంతో కుల పెద్దలు, బంధువులు వాహనం కోసం మున్సిపల్ కార్యాలయాని సంప్రదించారు. కానీ అక్కడ డబ్బుకు ప్రాధాన్యం ఇస్తూ వాహనాన్ని వేరే గ్రామానికి పంపారు. దాదాపు



కిలోమీటర్ మేర భుజంపై మోచుకొని పోవడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు, మున్సిపల్ పరిధిలో ఎవరైనా చనిపోతే వారి అంత్యక్రియలకు స్వర్గపురి వాహనం అందించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, నిర్లక్ష్యం చూపడం తీవ్రంగా తప్పు అని విమర్శిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

# వృద్ధులకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ



**నూతనకల్.. జనవరి 01 ప్రజాజ్యోతి :**

మండల పరిధిలోని బక్కహేమ్ల తండాలో గురువారం శ్రీఆంజనేయ సేవా సమితి సొసైటీ ఆధ్వర్యంలో సుమారు 100 దుప్పట్లకు పైగా వృద్ధులకు ఉచితంగా అందజేసినట్లు సర్పంచ్ గూగుల్ కృష్ణనాయక్ తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బక్కహేమ్లతండ పరిధిలో ఉన్న ఆరు తండాలలో చలితో ఇబ్బంది పడుతున్న వృద్ధులకు ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు.. ఈ సందర్భంగా వృద్ధులకు ఉచితంగా దుప్పట్లు అందజేసిన శ్రీఆంజనేయ సేవా సమితి సొసైటీ సభ్యులను సర్పంచ్ అభినందించారు.. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సురేందర్ నాయక్, జలంధర్ నాయక్, దామోదర్ నాయక్, వీరన్న, నాగు, వెంకన్న, మోహన్, బాల్ సింగ్, శ్రీఆంజనేయ సేవా సమితి సొసైటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# ఆదర్శ రెడ్డిసేవా సంఘం అధ్యక్షుడిగా గంగారెడ్డి..

**నూతనకల్.. జనవరి 01 ప్రజాజ్యోతి :**

ఆదర్శ రెడ్డసేవా సంఘం నూతనకల్ కమిటీని గురువారం మండల



కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా చిదుముళ్ల గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బద్దం లింగారెడ్డి, ఉపాధ్యక్షుడిగా యాస సునీల్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారిని సంఘ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్నుకోబడిన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ... తమపై పెట్టిన బాధ్యతను వమ్ము చేయకుండా నిర్వర్తిస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో తీగల మల్లారెడ్డి, కొమురెల్లి విటల్ రెడ్డి, మాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఇమ్మారెడ్డి లింగారెడ్డి, పన్నాల మల్లారెడ్డి, దామోదర్ రెడ్డి, కొల్లు జనార్దన్ రెడ్డి, బద్దం వెంకటరెడ్డి, సైరెడ్డి వీరారెడ్డి, యాస శ్రీనివాస్ రెడ్డి, ఉప్పల్ రెడ్డి, దేవిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులున్నారు.

## సిఐటియు అనుబంధ సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్,ఉప సర్పంచ్ లుకు సన్మానం.

పాలక వీడు,, జనవరి 1(ప్రజా జ్యోతి): మండలంలో మిగడం పహాడ్ తండా గ్రామంలో సిఐటియు అనుబంధ సంఘం మండల అధ్యక్షులు ధనావత్ నెహ్రూ అధ్యక్షతన,మిగడం పాడు తండా సర్పంచ్ భూక్య చందు,ఉప సర్పంచ్ బుక్య సక్రు , రాఘవపురం సర్పంచ్ మూడు వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ బుడిగే సైదులు లకు, సన్మానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భూక్య గోపాల్, నేరేడుచర్ల మార్కెట్ కమిటీ



చైర్మన్ విజయలక్ష్మి నరసింహారావు, రూపావత్ బాగా, కమిటీ సభ్యులు రూపావతి ఏడుకొండలు,పార్వతి, రుతమ్మ,కోటేశ్వరరావు,శంకర్, బాలు,గోపాల్ బాబు, మకట్లాల్, మహిళలు భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# భూమిని కబ్జా చేసేందుకు.. ప్రభుత్వ సొత్తును కూల్చేశారు..!

**మిర్యాలగూడ, జనవరి 01,( ప్రజాజ్యోతి ):**

ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు అధికార పార్టీ అండదండ లతో ప్రజాధనంతో ప్రభుత్వం నిర్మించిన మినీ వాటర్ ట్యాంక్ ను దర్జాగా కూల్చివేసిన సంఘటన దామరచర్ల మండలం బొత్తలపాలెం గ్రామంలో గురువారం వెలుగు చూసింది. గతంలో ఏర్పడిన కరువు కాలంలో గత ప్రభుత్వ హయాంలో గ్రామంలో తాగునీటి నీటిని సరఫరా చేసేందుకు గ్రామీణ నీటి సరఫరా సంస్థ (ఆర్ డబ్ల్యూ ఎస్) ఆధ్వర్యంలో సుమారు 3 లక్షల రూపాయల నిధుల తో అప్పట్లో అనేక గ్రామాలలో మినీ వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేశారు.అదే క్రమంలో ప్రధాన రహదారిపై గ్రామపంచాయతీకి సమీపంలోనే మినీ ట్యాంకును ఏర్పాటు చేశారు. అనంతరం కాలం కలిసి వచ్చి భూగర్భ జలాలు పెరగటంతో వాటి వినియోగం లేక ట్యాంక్లు నిరుపయోగంగా మారింది. కాగా ట్యాంక్ నిర్మాణం చేసిన జాగపై కన్నేసిన సమీప గృహానికి చెందిన ఇరువురు సోదరులు ట్యాంకును ధ్వంసం చేసేందుకు గతంలో అనేకసార్లు ప్రయత్నించినప్పటికీ గ్రామస్తులుఅడ్డుకున్నారని సమాచారం. కాగా ప్రస్తుతం గ్రామంలో అధికార పార్టీ గెలవడంతో కొందరు నాయకుల అండదండతోఇష్టరాజ్యంగా ట్యాంకును ధ్వంసం చేశారు. ఇటు గ్రామ కార్యదర్శి గాని, అటు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు గానీ తమకేమీ పట్టనట్టుగా నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్తులుఆరోపిస్తున్నారు . తిరిగి భవిష్యత్తులో కరువు ఛాయలు సంభవిస్తే వాటికి పైప్ లైన్ కనెక్షన్ ఇచ్చినట్లయితే ఉపయోగపడతాయని, ప్రస్తుతం బొత్తల పాలెం లోని ఎస్సీ కాలనీలో ఇదే విధంగా ఉపయోగపడు తున్నాయని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాధనంతో నిర్మించిన వాటర్ ట్యాంక్ ను అక్రమంగా కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.






# సాయి మందిరంలో పూజలు అన్నదానం...సర్పంచులకు ఘన సన్మానం..



**కోదాడ రూరల్. జనవరి 1 ( ప్రజా జ్యోతి )**

కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామం సాయి మందిరంలో గురువారం సర్పంచులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక వాతావరణం మధ్య ఘనంగా సాగింది.ఈ కార్యక్రమానికి ముందు సాయి మందిరంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.చిమిర్యాల గ్రామ సర్పంచ్ కొత్త గురవయ్య, దొరకుంట గ్రామ సర్పంచ్ పాలకి సురేష్, నల్లబండగూడెం గ్రామ సర్పంచ్ అల్సగాని భవాని శరబయ్య, రెడ్లకుంట గ్రామ సర్పంచ్ పోలంపల్లి కుటుంబరావు, ఉప సర్పంచ్ మల్లెల ప్రసాద్, మంగళ్ తండా గ్రామ సర్పంచ్ ధరావత్ బాజ్జీ నాయక్‌లతో పాటు రిటైర్డ్ డీపీఓ వెంకటేశ్వర్లు ను దేవాలయ కమిటీ సభ్యులు, నాయకులతో శాలువాలతో సత్కరించారు.అనంతరం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నూతన సంవత్సరం సందర్భంగా సాయి మందిరానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు అన్నప్రసాదం అందించడం ద్వారా సేవా కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యం కల్పించారు.ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు మాట్లాడుతూ, సాయి మందిరంలో ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామాల అభివృద్ధి తో పాటు ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలు, గ్రామస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గంగవరపు లక్ష్మణరావు, రవి, ధరావత్ నాగేశ్వరరావు, శేషు, ఆలయ అర్చకులు సాయి శర్మతో పాటు దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భువనగిరి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సరం 2026 శుభాకాంక్షలు :

## భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

ప్రజాజ్యోతి(జనవరి 01):బీబీనగర్ కొత్త సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, శాంతి, సమృద్ధి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.ప్రతి గ్రామానికి మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన రహదారులు, యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు భరోసా కల్పించే విధానాలతో భువనగిరి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు.నూతన సంవత్సరం ప్రజల ఆశలు, ఆకాంక్షలను సాకారం చేసే సంవత్సరంగా నిలవాలని, ప్రజలందరి సహకారంతో భువనగిరి నియోజకవర్గం ఆదర్శంగా తీర్చిదిద్దుతామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ అన్నారు.



# గ్రామ అభివృద్ధిలో ముందున్న ఏపూర్ గ్రామం





**చిట్యాల జనవరి 01(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ఏపూర్ గ్రామ సర్పంచ్ అయిన పాలెం మహేష్ గౌడ్ సర్పంచ్ ఎన్నికల హామీలను నెరవేరుస్తూ ప్రజల్లో మమేకమై ఒక్కొక్క హామీని నెరవేరుస్తున్న గ్రామ సర్పంచి కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ గెలిచిన అనంతరం హామీలను గ్రామ ప్రజల సహకారంతో ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న గ్రామ సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్, గ్రామ అభివృద్ధికి తోడ్పడుతూ అందరి మమకారంతో గురువారం తన జన్మదిన సందర్భంగా శుభ సందర్భంగా తాను ఇచ్చిన హామీలో మొదటి మూడు హామీలను నెరవేర్చిన, (1) అంబేద్కర్ విగ్రహానికి శంకుస్థాపన (2) గవర్నమెంట్ హైస్కూల్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ పిల్లలకి ఉచిత రవాణా సౌకర్యం (3) ఉచిత మంచినీటి సదుపాయం, ఊరు ప్రజలందరికీ చేసి తన చెప్పిన విధంగా హామీలు నెరవేరుస్తున్న సర్పంచ్ కి ఊరు ప్రజలందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఉప్పల సైదులు యాదవ్, గ్రామ వార్డ్ మెంబర్లు, గ్రామ మాజీ సర్పంచ్ పాలెం మాధవి మల్లేష్, మాజీ సర్పంచ్ ఉప్పల అంజయ్య, గ్రామ ప్రజలందరూ తదితరులు పాల్గొన్నారు.

# మేమెంతో మాకంత వాటా దక్కేంతవరకు పోరాటం చేస్తాం

### బహుజనుల చైతన్యంతోనే రాజ్యాధికారం

### నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కటింగ్

### టిఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 01(ప్రజాజ్యోతి):**

బహుజనుల చైతన్యంతోనే రాజ్యాధికారం దక్కుతుందని మేమెంతో మాకంత వాటా దక్కేంతవరకు పోరాటం చేస్తామని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలో టిఆర్పీ పార్టీ కార్యాలయం లో నూతన సంవత్సర సందర్భంగా గురువారం జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. ఎస్సీ , ఎస్టీ ,బి సి, మైనార్టీ వర్గాల అందరికీ ఈ ఏడాది అంతా శుభాలు కలగాలని, ఏడు దశాబ్దాలకు పైగా సింహభాగం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వర్గాల ప్రజలను అగ్రకులాలు పావులుగా వాడుకోవడం వలన బహుజనులు అధికారానికి దూరమయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. మెజార్టీ ప్రజలకు రాజ్యాధికారంలో వాటా దక్కాలని బీసీల పక్షపాతి టిఆర్పీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న నాయకత్వంలో పార్టీ ఏర్పాటు చేసి 100 రోజులు పూర్తయిందని ఎన్నో గొప్ప విజయాలు సాధించామని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ప్రతి ఏడాది 20 కోట్ల రూపాయలు బడ్జెట్ ప్రవేశపెడతామని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని తెలిపారు. బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడాలని కృతనిశ్చయంతో తీన్మార్ మల్లన్న పనిచేస్తున్నాడని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేసి గెలుపొందేలా టీఆర్పీ వ్యూహ రచన చేస్తుందని చెప్పారు. రాబోయే రోజుల్లో బహుజ న కులాల కు ఫలాలు దక్కేలా రాజ్యాధికారం దిశగా అగ్రకులాలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్పీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్, జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు, పెన్ పహాడ్ మండల అధ్యక్షులు ఆవుల అంజయ్య యాదవ్,కోల కరుణాకర్, లింగాల సైదులు, జానకి రాములు, మల్లేష్, వర్రె కవిత,మీర్ పర్వీన్,బాల్మీకి దీపమాల, సంజన,బొమ్మగాని సైదులు, కుంభం వెంకన్న యాదవ్, వాల్లాల వెంకట్ యాదవ్, చింతకాయల జానయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, కలగాని వెంకన్న ఎండీ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# చిట్టెంపాడులో వినూత్నంగా న్యూ ఇయర్ వేడుకలు

నాంపల్లి,జనవరి,01( ప్రజాజ్యోతి):మండలంలోని చిట్టంపాడుకు చెందిన మహిళలు వినూత్నంగా నూతన సంవత్సర వేడుకలు



జరుపుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవలే ప్రజాపాలన ప్రభుత్వం కింద పంపిణీ చేసిన ఇందిరమ్మ చీరలను చిట్టేంపాడులో మహిళలు ఒకే కలర్ చీరలు ధరించి, మహిళలందరూ వినూత్నంగా వరి నాటు విత్తడానికి వెళ్తుండగా ఆకర్షణగా నిలిచారు. స్థానిక ప్రజలు ఆసక్తిగా వీక్షించడంతో సందడి నెలకొంది .వినూత్నంగా నూతన సంవత్సర వేడుకలను ఒకరి నొకరు పలకరించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుతూ ఆట పాటలతో గ్రామంలో సందడి చేశారు.

# భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బీబీనగర్ కాంగ్రెస్ నాయకులు

ప్రజాజ్యోతి (జనవరి 01)బీబీనగర్ :నూతన సంవత్సరము సందర్భంగా ఈరోజు హైదరాబాద్ లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలసి నూతన సంవత్సరా శుభాకాంక్షలు తెలిపిన బీబీనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, మాజి ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,మండల అధ్యక్షులు సురుకంటి సతి రెడ్డి, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ గోలి నర్సింహా రెడ్డి, వార్డు సభ్యులు కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్,కట్ట వినోద్, సోమా శివ, నెల్లూట్ల శ్రీశైలం, బుర్రి సుదర్శన్, యూత్ కాంగ్రెస్ నాయకులు పంజాల






సదానంద్ గౌడ్, ఉప్పాలంచి శ్రీకాంత్, పంజాల వేణు, కాసుల సాయి,పొట్ట శరత్,గొలనుకొండ శ్యామ్,ఎం.డి జాంగిర్, ఆకుల భారత్ తదితరులు పాల్గొన్నారు.

# దైవభక్తితోనే ప్రశాంత జీవనం శ్రీమన్నారాయణ మహాయజ్ఞంలో భాగస్వాములు కావాలి త్రిదండి అష్టాక్షరి సంపత్ కుమార రామానుజ జీయర్ స్వామి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 01(ప్రజాజ్యోతి)**

:దైవభక్తి ఉంటేనే ప్రతి ఒక్కరు ప్రశాంత జీవనం సాగించడం సాధ్యమని త్రిదండి అష్టాక్షరి సంపత్ కుమార రామానుజ జీయర్ స్వామి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా భక్తులను ఉద్దేశించి మాట్లాడారు.మానవ జీవితంలోని నిత్యం ఉండే ఒత్తిడి, కష్టాల నుండి ఉపశమనం పొంది, మానసిక శాంతిని పొందడానికి దైవభక్తి ఒక మార్గమని అన్నారు. దేవునిపై భక్తి పెరిగేకొద్దీ సన్మార్గంలో నడుస్తూ సరైన జీవనాన్ని కొనసాగిస్తామన్నారు.జీవితంలో ఎదురయ్యే కష్టాలను, నష్టాలను ఎదుర్కొనేందుకు దైవభక్తి తోడ్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరు ప్రశాంత జీవనం కొనసాగిస్తూ తోటి వారిని ఆదుకునేలా సన్మార్గంలో పయనించాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణాజిల్లాలోని కోడూరు మండలం ఉల్లిపాలెం గ్రామంలోని శ్రీమన్నారాయణ స్వామి వారి దేవస్థానంలో రాజగోపుర కుంభప్రోక్షణ సందర్భంగా నిర్వహించే శ్రీమన్నారాయణ మహా







యజ్ఞంలో భక్తులందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఏప్రిల్ 19 నుండి 26 వరకు జరిగే ఈ మహా యజ్ఞంలో 13 యాగశాలలు, 108 హోమ గుండాలు, ఇష్టీ హోమ గుండాలు నిర్మించి మహాయజ్ఞం, కోటి అష్టాక్షరి మంత్రహవనం ఉంటుందన్నారు. మహా యజ్ఞంను విజయవంతం చేసేందుకు భక్తులందరూ వివిధ రూపాలలో సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగిరికొండ రవీందర్, ఈగ వెంకటేశ్వర్లు, వెంపటి సురేష్ పోతుగంటి వెంకటేశ్వర్లు, కొత్త మల్లికార్జున్, పోలా రాధాకృష్ణ, నరేంద్రుని విద్యాసాగర్ రావు, చల్లా లక్ష్మయ్య, గుండా శ్రీధర్, తల్లాడ సోమయ్య, అడ్వకేట్ శశిధర్, కలకోట లక్ష్మయ్య, స్వాతి, శ్రీనివాస్, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# జాయింట్ చెక్ పవర్

**పాత విధానమే కొనసాగిస్తూ ఉత్తర్వులు**

**పంచాయతీల్లో నిధుల డ్రాకు మార్గం సుగమం**

**ఉపసర్పంచ్లలో సంబురం**

**నిడమానూరు, జనవరి 01(ప్రజాజ్యోతి):**

గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉపసర్పంచ్లకు జాయింట్ చెక్ పవర్ ను ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు రాష్ట్ర పంచాయతీ రాజ్ అండ్ రూరల్ ఎంప్లాయిామెంట్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. 2019 జూన్ 17న అప్పటి ప్రభుత్వం పంచాయతీ నిధులకు సంబంధించి సర్పంచ్, ఉప సర్పంచ్లకు జాయింట్ చెక్ పవర్ ఇచ్చింది. ఉమ్మడి జిల్లాలో 1782 గ్రామ పంచాయతీలు ఉం డగా నిడమానూరు మండలంలోని 29 గ్రామ పంచాయతీ ల్లో తొలగనున్న ఆటంకాలు... దాదాపు రెండేళ్ల తర్వాత సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు ఈనెల 22న గ్రామ పాలన పగ్గాలు చేపట్టారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రత్యేక అధికారి జాయింట్ చెక్ పవర్ ను రద్దు చేస్తూ తిరిగి సర్పంచ్, ఉప సర్పంచ్లకు జాయింట్ చెక్ పవర్ ఇచ్చింది. దీంతో పంచాయతీ ఖాతాల్లో ఉన్న నిధులను అభివృద్ధి పనులు, ఇతరత్రా ఖర్చులకు డ్రా చేసేందుకు మార్గం సుగమమైంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం పంచాయతీ ఖాతాల్లోకి నేరుగా నిధులు విడదల చేస్తోంది. ప్రతీ మూడు లేదా ఆరు నెలలకు ఒకసారి ఆర్థిక సంఘం నిధులు పంచాయతీ ఖాతాలో జమవుతాయి. ఈ ఆర్థిక లావాదేవీల నిర్వహణకు కేంద్ర పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ సిస్టమ్ అనే ఆన్లైన్ పోర్టల్ ను తీసుకువచ్చింది. సర్పంచ్, ఉప సర్పంచ్ సంతకాలు, వేలిముద్రల ఆధారంగా డిజిటల్ కీ తయారు చేస్తారు. గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులు, పరిపాలన పరమైన ఖర్చులకు సంబంధించిన అంశాలను పాలకవర్గాలు తీర్మానం చేస్తూ సర్పంచ్, ఉప సర్పంచ్ జాయింట్ చెక్ పవర్ తో ఆ నిధులను వినియోగించేందుకు మార్గం సుగమమైంది. మల్టీపర్పస్ వర్కర్ల జీతాల చెల్లింపునకు వీలు




కలుగుతుంది. రెండేళ్లుగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలకు జాయింట్ చెక్ పవర్ చెక్ పడే అవకాశాలు ఉన్నాయి.-తప్పు చేస్తే పదవి కోల్పోవడమే..గ్రామాల్లో సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యుల మధ్య రాజకీయాలు చోటు చేసుకుంటాయి. పంచాయతీల్లో నిర్వహించే ప్రతి పనికి, అవసరానికి ఇద్దరి ఆమోదం ఉండాలి. ఈ క్రమంలో రాజకీయాలు చోటు చేసుకోవడం, అమ్యామ్యాలు, పొరపాట్లు సంతకాలు చుట్టూ తిరుగు తుంటాయి. ఏమైనా తప్పులు చేస్తే ఒక్కోసారి ఇద్దరి పదవులకు ఎసరు తెస్తాయి. గ్రామ సభతీర్మానం మేరకే ప్రతీ పైసా ఖర్చు చేయాలి. మొత్తం ఆన్లైన్లోనే లావాదేవీలు నడపాలి. ప్రతి లెక్కా రికార్డుల్లో పొందుపరచాలి. సర్పంచ్, ఉప సర్పంచ్ మధ్య బేధాభిప్రాయాల వల్ల ఉప సర్పంచ్ సంతకం చేయని పక్షంలో నిధులు విడుదల కావు. చేపట్టిన పనులు ప్రజలకు అవసరమైనవి అయితే రాజకీయాల కారణంగా ఉప సర్పంచ్ సంతకం చేయని పక్షంలో కలెక్టర్ కల్పించుకొని ఉప సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేయడం, ఆయనను తొలగించే అధికారం ఉంటుంది. గ్రామసభతీర్మానం కాదని నిధుల వినియోగం కోసం చెక్కు లపై సంతకాలు చేస్తే దుర్వినియోగం కిందకు వస్తుంది. సర్పంచ్, ఉప సర్పంచ్లపై ఫిర్యాదులు అందితే కలెక్టర్ విచారణ చేయిస్తారు. ఆ సమయంలో సరైన వివరణ ఇవ్వని పక్షంలో, లెక్కల్లో తేడాలు ఉన్నట్లు తేలినా చెక్ పవర్ రద్దు చేయడం లేదా పదవుల నుంచి తొలగించే అధికారం కలెక్టర్ కు ఉంటుంది. పనులు చేయకుండా నిధులు డ్రా చేసినా, అంచనాలకు మించి ఖర్చు చూపించినా నేరం అవుతుంది. నిధులు దుర్వినియోగం అయితే సర్పంచ్, ఉప సర్పంచ్లను కలెక్టర్ తొలగించగలరు.

# రేణుక గ్రూప్ అఫ్ కంపెనీస్ చైర్మన్ పంజాల రామాంజనేయులు గౌడ్ వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ




**ప్రజాజ్యోతి (జనవరి 01):**

బీబీనగర్ పట్టణంలో నూతన సంవత్సరం సందర్భంగా రేణుక గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్డ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, మేనేజింగ్ డైరెక్టర్ పంజాల శ్రీకాంత్ గౌడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ గోలి నర్సింహా రెడ్డి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వీరుల త్యాగాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి

నూతనకల్.. జనవరి 01 ప్రజాజ్యోతి

:కామ్రేడ్ పెద్దింటి కొండల్ రెడ్డి, తొట్ల ఉప్పలయ్యల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సర్పంచ్ అంజపల్లి నరసమ్మ లక్ష్మయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో కొండల్ రెడ్డి, ఉప్పలయ్యల 12వ వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటాలకు పూలమాలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి స్థూపాల వద్ద ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొండల్ రెడ్డి, ఉప్పలయ్యలు చూపిన పోరాట పటిమను, చేసిన సేవలను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. పార్టీలో కలిసికట్టుగా పని చేసిన ఇద్దరు మిత్రులు ఒకేరోజు ప్రాణాలు కోల్పోవడంతో గ్రామస్తులు జీర్ణించుకోలేకపోయారని గుర్తు చేశారు. వారి మరణం పార్టీకి తీరని లోటు అని అన్నారు. గ్రామంలో సిపిఎం పార్టీ అభ్యున్నతికి అహర్నిశలు కృషిచేసిన కార్యకర్తలు వారిద్దరు అని కొనియాడారు. పార్టీ కోసం వారి చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని కొనియాడారు




నరసమ్మ. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, ఉప సర్పంచ్ సామ సురేందర్ రెడ్డి, తొట్ల లింగయ్య, యల్లావుల నరేష్, బొజ్జ శ్రీను, సామ వెంకట్ రెడ్డి, తొట్ల అచ్చయ్య, బత్తుల తిరుమలేష్, బొజ్జ విజయ్ కుమార్, పోలేపాక శ్రీను, బద్దం ఇంద్రసేనారెడ్డి, కూసు రామచంద్రు, బాణాల విజయ రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..